వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 22 నవంబర్ 2022

ప్రజా సమస్యల పరిష్కారానికే స్పందన : డిఆర్‌వో

రాయచోటి.నవంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశబెట్టిన స్పందన కార్యక్రమం ప్రజా సమస్యలు పరిష్కరించడానికి దోహదపడుతుందని ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబందిత అధికారులు వెంటనే పరిష్కరించాలని డిఆర్‌వో సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ స్పందన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీల తిరస్కారం శూన్యం కావాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఎ లోకి ఏఒక్క అర్జీ పోకూడదన్నారు. ముఖ్యమంత్రి స్పందన పై ప్రత్యేకంగా సమీక్షిస్తున్నారన్నారు. అధికారులందరు బాధ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారులను కార్యాలయాల చుట్టు తిప్పకుండా వారికి పరిష్కారం చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఎండార్సు చేస్తూ సంబందిత అధికారలుకు ఆదేశాలు జారీ చేశారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య విధాన సేవలు భేష్ : జె.సి.

రాయచోటి/నందలూరు,నవంబర్ 21 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య విధాన సేవలు బాగా అమలు చేస్తున్నారని జె.సి. తమీమ్ అన్సారియా వైద్య అధికారులను డాక్టర్‌లను అభినందించారు. జె.సి.చాంబర్‌లో సోమవారం ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం బాగా అమలవుతు ఉండటంతో అందులో చురుగ్గా పనిచేసే 5 మంది డాక్టర్‌లకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జె.సి. ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలు చాలా బాగా అమలు చేస్తున్నారని కోరారు. అనంతరం ఫిజీషియన్ విధానాని న్ బాగా అమలు చేసిన నందలూరు పిహెచ్‌సి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డా.సుజన, రేగళ్లు పిహెచ్‌సి డా.సతీష్‌కుమార్, కురబలకోట పిహెచ్‌సి డా.శ్రీదర్, ఎర్రకోటపల్లి పిహెచ్‌సి డా.జవహర్‌బాబు, లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌వో డా.కొండయ్య, ఫ్యామిలీఫిజీషియన్ కాన్సెప్ట్ జిల్లా నోడల్ ఆఫీసర్ డా.లక్ష్మీ, డిప్యూటి డిఎంహెచ్‌వో మధుసూధన్‌రెడ్డి, డా.రియాజ్‌బేగ్, డా.విష్ణు, 104 జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సభాప్రాంగణం సర్వాంగ సుందరంగా ఉండాలి

ఏర్పట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ పిఎస్.గిరీషా

సభాప్రాంగణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్న పోలీసులు

మదనపల్లె, నవంబర్ 21 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 25న రానుండడంతో బహిరంగసభా ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. సోమవారం జిల్లా కలెక్టర్ పిఎస్.గిరీషా, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలు పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సభా ప్రాంగణం సర్వాంగ సందరంగా ఉండాలని సూచించారు. సభ ఏర్పాట్లు గత మూడు రోజులుగా జరుగుతున్నాయి. కదిరిరోడ్డులోని టిప్పుసుల్తాన్ మైదానంలో సిఎం బహిరంగసభ నిర్వహణ ఉంటుందని, బిటి కళాశాల మైదానంలో హెలిప్యాడ్‌లో దిగి రోడ్డుమార్గాన బహిరంగసభకు రానున్నట్లు తెలిపారు. ఈ రెండు మైదానాలను పరిశీలించిన అధికారులు ముమ్మరంగా ఏర్పాటు చేపట్టారు. ముఖ్యమంత్రి పర్యటకు 50వేలపై చిలుకు ప్రజలు హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలనా న్నారు. బిటి కళాశాల మైదానంలో హెలిప్యాడ్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. బిటి కళాశాల గ్రౌండ్ నుంచి టిప్పుసుల్తాన్ మైదానం వరకు భారీ బందోబస్తు నిర్వహించాలని పోలీసులకు సూచించారు. సిఎం పర్యటనలో ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగాచేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ ఏర్పాట్లు జర్మన్‌హాంగర్‌టెంట్‌లో మొత్తం చైర్‌వేసి ప్రెస్ గ్యాలరీ, సౌండ్‌సిట్టం, విఐపి గ్యాలరీ, పబ్లిక్ గ్యాలరీ, విద్యార్థిని, విద్యార్థులు కూర్చునే విధంగా బారికేడింగ్, ఎల్‌ఈడి స్క్రీన్లు జాగ్రత్తగా అమర్చాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు ్ల చేయాలన్నారు.సిఎం రోడ్డుషోకు ఇరువైపులా ఉండే కొమ్మలు మనుషులకు తగలకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండాచూడాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్దతీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, ఆర్డీఓ మురళి, మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, ఆర్‌అండ్‌బి ఈఈ అరవిందదేవి, డిపిఓ నాగరాజు, తహశీల్దార్ శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, అదికారులు పాల్గొన్నారు.

హెలిప్యాడ్‌లో ముమ్మరంగా తనిఖీలు :

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి హెలిప్యాడ్‌లో దిగే స్థలాన్ని సోమవారం స్పెషల్ పోలీసులు, డాగ్స్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. బిటి కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో తనిఖీలు నిర్వహజంచారు. దీంతోపాటు సిఎం నిర్వహించే సభాప్రాంగణాన్ని కూడా తనిఖీలు చేశారు. పట్టణంలో సిఎం నిర్వహించే కాన్వాయ్ మార్గాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.

ఓవర్ లోడ్‌తో ఇసుక సరఫరా

ఇష్టానుసారంగా ఇసుక సరఫరా - పట్టించుకోని అధికారులు

ఓవర్ లోడ్‌తో ఏ వాహనం వెళ్ళినా చర్యలు

ఇసుక లారీలపై చర్యలు లేవు?

బద్వేలు, నవంబరు 21 ప్రభాతవార్త :

సామర్థ్యానికి మించి వాహనాలలో ఇతర వస్తువులు తరలిస్తుంటే వెంటనే అధికారులు మాటు వేసి వాహనదారులకు చుక్కలు చూపించడమేగాక అపరాద రుసుము విధిస్తారు. కానీ ఇసుక లారీకి మాత్రం అనుమతులు ఇచ్చినట్లుగా ఓవర్ లోడ్‌తో వెళుతున్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గృహాల నిర్మాణాలకు ఇసుక అవసరమైతే సామర్థ్యానికి కన్నా తక్కువ సరఫరా చేస్తారు. కానీ బ్లాక్ మార్కెట్‌లోకి ఇసుక తరలించే సమయంలో మాత్రం అనుకున్న దానికన్నా ఎక్కువ ఇసుకను తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ఇసుకను డంప్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నా సామర్థ్యానికి మించి ఇసుక వెళ్ళకూడదని తెలిసినా కూడా ఎక్కువ ఇసుకను తరలిస్తున్నారు. ఓవర్ లోడ్ సరఫరా వల్ల జరిగే ప్రమాదాలు ఎన్నో ఉన్నాయని తెలిసినా కూడా సరఫరా చేయడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. అధికారుల నిర్లక్ష్యమా? అలసత్వమో తెలియదు కానీ వాహనదారులు మాత్రం ఎంత వరకు ఇసుక వేసుకోవాలో అంతకు మించి సరఫరా చేయడంపై సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. రీచ్‌ల దగ్గర ప్రభుత్వం నిర్ణయించిన ధరతో ఇసుకను సరఫరా చేస్తుంటారు. కాకపోతే అనుకున్న దాని కన్నా ఎక్కువ ఇసుకను వాహనాలలో తరలించడం ఏమిటో అర్థం కావడం లేదు. చలానా చెల్లించి రీచ్‌ల వద్ద లారీలు,

ఓవర్ లోడ్‌తో వెళుతున్న ఇసుక ట్రిప్పర్

టిప్పర్లలో ఇసుకను ఇన్ని టన్నుల సామర్థ్యంతో పోవాలని నిర్ణయిస్తారు. కానీ బ్లాక్‌లో అమ్ముకునేందుకు ఎక్కువగా అనుకున్న దాని కన్నా 2 నుంచి 5 టన్నులు ఇసుక సరఫరా అవుతుంటే దీని వెనుక ఎవరున్నారనేది చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వానికి గండి కొట్టడమేగాక ఓవర్ లోడ్ వల్ల ప్రమాదాలు కూడా జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ప్రమాదాలను అరికట్టాల్సిన అధికారులే అనుమతులు ఇచ్చినట్లుగా ఓవర్ లోడ్‌తో వెళుతున్న వాహనాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇసుక తరలిస్తున్న సమయంలో పలు వాహనాలపై డ్రైవర్లు పట్టలు వేసుకోకుండా ఇతరులకు ఇబ్బంది కలిగించేలా చేస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. సంబధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పేదలందరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న జగన్ ప్రభుత్వం

ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష

కడప, నవంబర్ 21 ప్రభాతవార్త :

దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అందించిన రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. శనివారం నగరంలోని 13 వ డివిజన్ పరిధిలోని కార్పొ ంటర్ ఎం. రామ లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో అరవింద నగర్ సచివాలయం-1 పరి ధిలోని బాబుజి రోడ్డు, నేతాజీ రోడ్డు, రామాలయం రోడ్డులలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి స్థానిక కార్పొరేటర్, నా యకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అం దజేశారు. రాష్ట్ర ప్రజల సంక్షమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభు త్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కు టుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం జగన్ మోహన్ రెడ్డి పాల దర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు నగర 13 వ డివిజన్ కార్పొరేటర్ ఎం. రామ లక్ష్మణ్ రెడ్డి, వైకాపా నాయ కులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేయండి

పెండింగ్ భవన నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలి

కలెక్టర్ విజయ్‌రామరాజు ఆదేశాలు

కడప, నవంబర్ 21 ప్రభాతవార్త :

ప్రభుత్వ పథకాల అమలులో అనుకున్న లక్ష్య సాధన దిశగా అడుగులేయాలని.. ప్రతి అంశంలోనూ పురోగతి సాధించాలని కలెక్టర్ విజయ్ రామరాజు అధికారులను ఆదే శించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్,డి.ఆర్.ఓ, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా లతో కలిసి.. జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ ప నుల పురోగతి, ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతి, గ్రౌం డింగ్, జియో టాగింగ్ పైన, సర్వీసు రిక్వెస్టులు-పరిష్కారాలు తదితర అంశాలతో కూడిన ఎజెండాలపై మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి అధికారులతో కలెక్టర్ విజయరామరాజు సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ ప్రధానంగా జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మా ణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నా రు. లే అవుట్ పూర్తయినవి, పూర్తి కానివీ, గ్రౌండింగ్ స్టార్ట్ అయినవి, మేస్త్రీలతో టై అప్, ఇసుక, ఐరన్, సిమెంట్ మొద లైన మెటీరియల్, ఫైనాన్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి.. నిర్మాణ పలనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని.. ఆదేశించారు. జగన్నన గృహానిర్మా ణాలలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వక పూర్తి అవగాహన తో లక్ష్యాలను ఆధికమించాలని అన్నారు. పేదల ఇళ్ల నిర్మా ణాల్లో పురోగతి కనిపించాలని, వెనకబడితే చర్యలు తప్పవని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి పునాది స్థాయికి తీసుకురావాలని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి బిబిఎల్ స్థాయిలో ఉండేలా చూడాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని పేర్కొన్నారు. గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రతిరోజు సమీక్ష చేయాలన్నారు. జగనన్న కలనీలలో డ్రైనేజీ వ్యవస్థ పై క్షేత్ర స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని నివేదికను పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు,హౌసింగ్ , అనుబంధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తులు

చెయ్యేరు నదిలో కార్తీక భక్తుల స్నానాలు

రాజంపేట శివాలయంలో సోమనాధేశ్వరుడిగా...సిద్దులపల్లె ఇందిరమ్మ కాలనిలో శివపార్వతుల కళ్యాణం దృశ్యం

రాజంపేట అర్బన్, నవంబరు 21 ప్రభాతవార్త

కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. అన్ని శివాలయాలు తెల్లవారుజాము నుంచే భక్తులతో కార్తీక దీపాలు వెలిగించి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుంచే శివాలయాల్లో కార్తీక దీపోత్సవం జరిగింది. ప్రసిద్ధి చెందిన అత్తిరాల త్రేతేశ్వరస్వామి ఆలయం, గుండ్లూరు అగస్తేశ్వరస్వామి ఆలయాలకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. చెయ్యేరునదిలో కార్తీక స్నానాలు ఆచరించి శివుని దర్శించుకున్నారు. 2 పుణ్యక్షేత్రాల్లో దాతలు అన్నదానం నిర్వహించారు. మందపల్లె పాలేశ్వరస్వామి ఆలయంలో కూడ భక్తుల రద్దీ కనిపించింది. భక్తకన్నప్ప జన్మస్థలి ఊటుకూరు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజంపేట రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమనాధేశ్వరునిగా అర్చకులు చోరగుడి గిరిధర్‌స్వామి, రామస్వామిలు స్వామిని అలంకరించారు. రాత్రి సోమనాధేశ్వరునికి అఖండ హారతిని భక్తిశ్రద్ధలతో శివనామస్మరణ మధ్య హర హర మహాదేవ శంభోశంకరా అంటూ ప్రత్యేక హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. హారతి కార్యక్రమానికి భక్తులు తరలివచ్చారు. ఎంజి పురం పంచాయతి సిద్దులపల్లె ఇందిరమ్మ కాలనిలో సిద్ధేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. ఆది దంపతుల కళ్యాణోత్సవానికి పరిసర గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. మరోవైపు పదకవితా పితామహుడు అన్నమాచార్యులు ఆరాధించిన సిద్ధేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నాసిరకం సిగరేట్‌లతో వ్యసనాలకు బానిసవుతున్న యువత

-గుప్పు..గుప్పుమని పీల్చడం...రింగు..రింగుల్లా వదలడం

-కొత్తరకం సిగరెట్లు మార్కెట్‌లోకి

పీలేరు, నవంబర్ 21 ప్రభాతవార్త:

అబ్బో..దమ్మరో..ధమ్..సరదాగా మొదలెట్టిన సిగరేట్ వ్యసనంలా మారి సిగరేట్ తాగనిదే నిద్రపట్టని స్థాయికి యు వత చేరుకుంటున్నారు. ముఖ్యంగా సిగరెట్‌లోని నికోటిన్ రసాయన పదార్థం వాటిని తాగే వారిని బానిసలుగా చేస్తుం దని వైద్యులు చెబుతూనే ఉన్నారు. సిగరెట్లు అధికంగా వాడ టం వల్ల క్యాన్సర్, హృద్రోగాలు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు బారిన పడి మృత్యువాత పడుతున్నారు. అలాగే ప్రతి వస్తువుపై కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి బిల్లు చెల్లించాలని ప్రత్యేక చట్టాన్ని తెచ్చినా కొంత మంది సిగరెట్ మార్కెట్ విక్రేతలు దొడ్డిదారిన రక రకాల సిగరెట్లు మార్కెట్‌లో ఉంచి, సృష్టించి అతి తక్కువ ధరలకు మార్కెట్‌లో అమ్మివేస్తుండడ మే కాకుండా పన్నుల ఎగవేస్తున్నారు. వీటిని తాగి పొగను రింగులు, రింగులు వదలడమే కాకుండా వాటికి బానిసలుగా మారి, అనారోగ్య సమస్యలకు యువత లోనవుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో దూమపానం నిషేదించాలంటూ కోర్టు లు ఆదేశించినా అమలు కావడం లేదు. అంతేకాకుండా కొత్త కొత్త రకాలైన సిగరెట్లు మార్కెట్‌ను ముంచేత్తుతున్నాయి. దీంతో చిన్న, పెద్ద, ముసలి అన్న తేడా లేకుండా దమ్ము కొడుతూ వ్యవనాల బాట పడుతున్నారు. పీలేరు పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా రూరల్ శివారు ప్రాంతాల్లో ము ఖ్యంగా టి దుకాణాల్లో ఒక టీ తాగడం, రెండు సిగరేట్లు పీల్చడం అధికంగా సాగుతోంది. సిగరెట్టు తాగి బానిసలై రోగాలబారిన పడుతున్న వారు లక్షల్లో ఉన్నారు. అలాగే నాసిరకం సిగరెట్లు పట్టణాన్ని ముంచేతున్నాయి. ఇవి ఒక ప్యాకెట్ ధర రూ.20నుంచి 30లు పలుకుతుండడంతో నాసిరకమైన సిగరెట్టు తాగుతూ యువత బానిసలుగా మారి జీ వి తా ల ను నాశనం చేసు కొంటున్నారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సిగరెట్లను నిషేదించాలని గతంలో కోర్టును కూడా ఆశ్రయించిన దాఖలా ఉన్నాయి. దీంతో అప్పట్లో కోర్టులు ప్రభుత్వాలకు అనుకూలంగా తీర్పు ఇస్తూ సిగరెట్ పెట్టెలపై పెద్ద పెద్ద అక్షరాలతో పొగాకు తాగడం వల్ల ఆరోగ్యానికి హానికరం అంటూ ముద్రించి వ్యాపారాలు సాగించవచ్చునని తీర్పు వెలువడించింది. ఇదే అదునుగా ప్రభుత్వ అనుమతి తీసుకొన్న సిగరెట్ కంపెనీలు తమ ఉత్పత్తుల విక్రయాలను వ్యాపారాలను జోరుగా కొనసాగిస్తున్నాయి. అలాగే హోటల్స్, సినిమాహాల్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో, బస్టాండు, కూడలి ప్రాంతాలు, ఆర్టీసి బస్టాండు, రైల్వేస్టేషన్లలో సిగరెట్లు తాగితే జరిమాన విధిస్తామని చెప్పుతున్నప్పటికి ఎక్కడ ఎలాంటి నిబంధనలు అమలు కావడం లేదు. దీంతో నాసిరకం సిగరెట్టు తాగుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఇలా నాసిరకమైన సిగరెట్‌లు పీలేరు పట్టణంలోని చిల్లర దుకాణాల్లో, టీ దుకాణాల్లో రద్దీగా ఉన్న ప్రదేశాల్లో అధికంగా విక్రయిస్తూ అక్కడే కాల్చుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. బహిరంగ ప్రదేశాల్లో సిగరేట్ తాగరాదని నిషేదాలు ఉన్నా తాగినవారిపై ఒక్క కేసు కూడా ఇంతవరకు నమోదు కాలేదు. మరి ఇలాంటి నిషేదాలు, చట్టాలు ఎలా పనిచేస్తాయి. బహిరంగ ప్రదేశాల్లో సిగరేట్ నిషేదం కొనసాగించి, యువత సిగరెట్‌లకు బానిసలు కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి :కలెక్టర్

కడప, నవంబర్ 21 ప్రభాతవార్త :

ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను కలెక్టర్ విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు జేసి సాయికాంత్ వర్మ, డిఆర్వో గంగాధర్ గౌడ్, స్పెషల్ కలెక్టర్ రామమోహన్, డ్వామ, డిఆర్డీఏ పీడిలు యదుభూషన్ రెడ్డి, పెద్దిరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నరసింహులు హాజరై ప్రజల నుండి ఫిర్యా దులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయి లో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందే లా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్క రించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపివో వెంకట రావు, డి ఎం అండ్ హెచ్ ఓ డా. నాగరాజు, రిమ్స్ సూపర్ ఇన్ టెన్ డెంట్ డా. వెంకటేశ్వర రావు, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, మెప్మా పీడి రామమోహన్ రెడ్డి, ఆర్ %డ% బి ఎస్ ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ ఈ శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వర రావు, సమగ్ర శిక్ష ఏపిసి ప్రభాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టమోటా ధరలు..ఎగబాకుడు...దిగబాకుడే...

రైతన్న..ఓ కంట కన్నీరు..ఓ కంట ఆనందం..!!

పశువుల మేతగా టమోటా...!!!

రేట్లు లేక బాగా దిగుబడి వచ్చిన టమోటా పంటను పదిలేసిన దృశ్యం, పశువులకు మేతగా వేసిన దృశ్యం (పాతచిత్రం)

కురబలకోట, నవంబర్ 21 ప్రభాతవార్త :

టమోటా పంట ఎంత కష్టపడి చేసినా...రేటు మాత్రం గోవిందా..గోవిందా అంటూ రోజు రోజుకు తగ్గుముఖం పడుతోంది. ఒక్కోసారి రేటు పెరుగుతోంది. మరోసారి రేటు తగ్గుతోంది. ఇలా పంటను సాగు చేయాలంటే రైతన్న వణుకుతున్నాడు. గుండెల్లో రైతన్నకు దడపట్టుకొంటోంది. ఈ రోజు ధర కొద్దిగా పెరిగిదంటే..రేపు ధరలు పడిపోతున్నాయి. ఇలా దోబూచులాడుతూ మూడు నెలలుగా ఇదేతంతు. గత వారం రోజులు క్రితం టమోటా రేటు పెరిగినా, ఇటీవల పడిన వర్షాలతో కాయలు దెబ్బతిన్నాయి. దీంతో ధరలు కూడా పడిపోయాయి. టమోటా పంటపై కోటి ఆశలతో సాగు చేసిన టమోటా తోటలు పశువులకు మేతగా మారుతున్నాయి. నెలలకోద్ది గడుస్తున్నా టమోటాలకు ధరలు పెరగకపోవడంతో టమోటా సేధ్యం రైతుల కంట కన్నీరు పెట్టిస్తోంది. అప్పులు చేసి సాగు చేసిన పంటలు కళ్ళ ఎదుటే పశువులకు మేతగా మారుతుండడం, పెట్టుబడులు రాక రైతన్నలు దిక్కుతోచని స్థితిలో వున్నారు. రేటు..లేదు...చేసిన కష్టం..రాదంటూ కురబలకోట మండల టమోటా రైతన్న దిగాలుపడుతున్నాడు. ఎవరిని పలకరించినా టమోటా రేటు ఓ జూదంలా మారిందంటూ నిట్టూర్పుగా చెప్పుకొస్తున్నారు. అన్నమయ్యజిల్లా కురబలకోట మండలాల్లో ఈ పంటను సాగు చేయడానికి రైతులు ఎక్కువగా ఆసక్తి కనపరుస్తారు. ఏ ఒక్క రైతుకో రూ. లక్షలు వచ్చాయని మిగతా రైతులు సాగు చేసి వందలమంది రైతులు నష్టాలపాలవుతారు. పడమటి ప్రాంతాలలో ఈ పంటకు సీజనంటూ లేకపోవడంతో అన్ని మాసాలలో టమోటా పంటను పండిస్తారు. దీనిని ప్రధాన పంటగా భావించి రైతులు సాగు చేయుటకు సమాయత్తమవుతారు. 30కిలోల బాక్సులు రూ.120 నుండీ రూ.150లోపు ధరలు పలుకాయి. ఒకరోజు ధర ఎగబాకి, రెండు రోజులు గడవక ముందే రేట్లు దిగబడిపోతున్నాయి, చేసేది లేక దీంతో రైతులు లక్షలు ఖర్చు చేసి చివరికి కూలీలు కూడా రాలేదని మనస్థాపానికి గురవుతున్నారు. ఇంత నష్టాలపాలు చేసినా ఇదే పంటను మరలా మరలా సాగు చేస్తారే తప్ప ప్రత్యామ్నాయ పంటలవైపు కన్నెత్తికూడా చూడరు. పంటలు సాగు చేయడానికి చేసిన అప్పలను ఎలా తీర్చాలని మధనపడుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం నష్టపోయిన రైతులను గుర్తించి వారికి ఆర్థికసాయం అందించాలని రైతులు కోరుతున్నారు.

రాష్ట్రంలో 2024లోను వైకాపాదే విజయం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, నవంబర్ 21 ప్రభాతవార్త : రాష్ట్రంలో జరిగే 2024 సార్వత్రిక ఎన్నికలలోనూ వైకాపా దే విజయమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఒక మోసగాడు పవన్ కళ్యాణ్ ఒక వేషగాడు అని విమర్శించారు. రాష్ట్రంలో రాజకీయ వాతావరణం మొదలైందని, నాలుగు స్తంభాలాట జరుగుతోందన్నారు. జనమే జగన్ బలమని, సంక్షేమమే జగన్ ఆయుధమని పేర్కొన్నారు. చంద్రబాబుకు ఇక ఇవే చివరి ఎన్నికలు వెలుగు లేదు, చీకటి లేదని విమర్శించారు. 14 సంవత్సరాలు సీఎంగా ఉండి, 19 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉన్న నువ్వా ఇలాంటి మాటలు మాట్లాడేది, పరుష పదజాలంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, అధినాయకుడు జగన్ ని, వైసిపి ఎమ్మెల్యేలను దూషిస్తావా అని నిలదీశారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ప్రజలకు చేసింది ఏమీ లేకపోగా రాబోయే ఎన్నికలలో ప్రజలకు మంచి చేశామని చెప్పే ధైర్యం చంద్రబాబుకు లేదన్నారు అందుకే సహనం కోల్పోయి వైసిపి నాయకులపై దుర్భాషలాడటం అందులో భాగమేనని అన్నారు . ఎందుకంటే ఆయనకు ఇవి చివరి ఎన్నికలు దీని తర్వాత ఏ ఎలక్షన్లో నువ్వు పోటీ చేయలేవని, నీ వారసుడ్ని రాజకీయాలలో నిలుపుకోలేవు కనుక, మీ మామకు వెన్నుపోటు పొడిచి తీసుకున్న టిడిపి పార్టీ భూస్థాపితం కాబోతోందని వివరించారు. టిడిపితో పొత్తు పెట్టుకొనడానికి కూడా బిజెపి సముఖంగా లేదని, కనుకనే వైసీపీ నాయకులపై ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కమలాపురం, నవంబరు 21, ప్రభాతవార్త:

కమలాపురం నగర పంచాయతీ పరిదిలోని పెద్దచెప్పలికి వెళ్లే దారిలో ఉన్న అక్కదేవతల కాలనీలో వేపచెట్టుకు లుంగీతో ఉరి వేసుకొని అదే కాలనీకి చెందిన మార్పురి బాబు(51) ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి ముగ్గురు కుమారులు, భార్య కలదు. విషయం తెలుసుకొని హుటాహుటిన సంఘటనా స్థలానికి కమలాపురం పోలీసులు చేరుకొని ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా మృతునికి ఛర్మవ్యాధి ఉండడంతో ఇక బాగు కాదనే భయంతో మనస్తాపానికి గురై చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మీతుని కుమారుడు వినోద్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు.

వైభవంగా కార్తీక చివరి సోమవారం

కమలాపురం, నవంబరు 21, ప్రభాతవార్త:

కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో కమలాపురం పట్టణం శ్రీపాతాళ సోమేశ్వర స్వామి ఆలయంలో చదిపిరాళ్ల శ్రీఅగస్తేశ్వరాలయం, పెద్దచెప్పలి అగస్తేశ్వరాలయం, చుట్టు పక్కల గల ప్రముఖ శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో భక్తులు బారులు తీరారు. కమలాపురం చుట్టు ఉన్న నదుల్లో పుణ్య స్నానాలు ఆచరించి భక్తులు కార్తీక దీపాలను వెలిగించారు. భక్తులు శివాలయాలతో పాటు ప్రముఖ ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో పార్వతీ పరమేశ్వరుల దర్శనానికి భక్తులు పోటెత్తారు. స్వామి వారి దర్శనం కోసం వేకువ జామునుంచే క్యూలో భక్తులు బారులు తీరారు. భక్తులందరికీ స్వామి వారి అలంకార దర్శనం కల్పిస్తున్నారు. దేవాలయాల్లో బక్తుల సందడి నెలకొంది. కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగింది.

ముంపు గ్రామస్థుల ఆవేదన..

కడప కార్పొరేషన్, నవంబరు 21, ప్రభాతవార్త:

సోమశిల ప్రాజెక్టు యూనిట్-4 అధికారి భూసేకరణ విషయంగా కోర్టులో ఉన్న రిట్ పిటీషన్ ఉపసంహరణపై ఉన్నతాధికారులు సమీక్షించాలని ముంపు గ్రామస్థుడు సుభాష్ చంద్రారెడ్డి కోరారు. కడప నగరంలోని మారుతీనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూసేకరణ విషయంగా గతంలో ఉన్న అధికారులు కోర్టు రివ్యూ పిటీషన్ దాఖలు చేసి ఉన్నారన్నారు. అయితే ఆ కేసు విషయంగా మాజీ అధికారి ద్వారా ఒప్పందం చేసుకొని రివ్యూ పిటీషన్‌ను ఉపసంహరించడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇలాంటి చర్యలు చేపట్టడం తగదన్నారు. ఈ విషయంగా ఉన్నతాధికారులు సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కలిసికట్టుగా పని చేయాలి

- మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్

కడప వైద్య విభాగం, నవంబరు 21, ప్రభాతవార్త:

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చే విషయంలో అందరూ కలిసి కట్టుగా పని చేయాలని వడ్డెరుల ముద్దుబిడ్డ, మున్సిపల్ ఛైర్మన్ వల్లెపు వరప్రసాద్ అన్నారు. వడ్డెర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజన కార్యక్రమం సోమవారం కడప నగరంలోని 2వ డివిజన్ చలమారెడ్డిపల్లె, బండి కనుమ వద్ద ఉన్న కాశినాయన ఆశ్రమంలో ఘనంగా జరిగింది. కాశినాయన ఆశ్రమంలో గనంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన వరప్రసాద్ మాట్లాడుతూ వడ్డెరల ఐకమత్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. అదే విధంగదా మైనింగ్‌లో 8 కి.మీ పరిధి వరకు పూర్తిగా అన్ని హక్కులు వడ్డెరలకు కల్పించాలన్నారు. ముఖ్య అతిథిగా వచ్చిన వడ్డెర జాతి కుల గురువు శ్రీ ఇమిడి సిద్ద రామేశ్వర స్వామి మాట్లాడుతూ వడ్డెరలు కలిసి కట్టుగా పోరాడాలని విడిపోతే చెడిపోతామని తెలిపారు. ఈ రాష్ట్రంలో వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు నా వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మొదటా ఆశ్రమంలో శివుడికి, అన్నపూర్ణేశ్వర మాతకు కాశినాయనకు పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో 1500 మంది పాల్గొన్నారు. వడ్డెర సంఘం నాయకులు ఓరుప్పు బాలకొండయ్య, బీవీ రమణ, వల్లెపు రమణ, కువైట్ సుబ్బయ్య, దేరంగుల సుబ్బయ్య, కుంచం రామచంద్రయ్య, చంద్రగిరి, నారాయణ బత్తల లింమూర్తి, బత్తల గోపి, నంద్యాల సుధాకర్, నంద్యాల సుబ్బరాయుడు, తమ్మిశెట్టి వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, వాసుదేవ కుమార్, బత్తల జానకి రామ్, జరిపిట పెద్దకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి వైఎస్. అవినాష్‌రెడ్డి



చక్రాయపేట, నవంబర్ 21ప్రభాతవార్త:

మండలంలో రెడ్డివారిపల్లె హరిజనవాడ, సురభి హరిజనవాడ, మహబూబ్ నగర్, కుప్పకుట్టపల్లె గ్రామలో సోమవారం ఎంపి వైఎస్. అవినాష్‌రెడ్డి గడప గడప కార్యక్రమంలో పాల్గొని నవరత్నాలలో భాగంగా సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జి.వో నెం.163ని విద్యుత్ కాంట్రాక్టు కార్మికులందరికీ వర్తింపజేయాలి

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 21 ప్రభాతవార్త :

జీవో నెంబర్ 163ని ఆర్టిపిపి విద్యుత్ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులందరికీ వర్తింపజేయాలని కడప జిల్లా తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్ ఆధ్వర్యంలో, ఆర్టిపిపి విద్యుత్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ జేఏసీ చైర్మన్ పి.బాబుతో కలిసి జిల్లా కలెక్టర్‌కి విజ్ఞాపన పత్రం అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన అయన కడప జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్టిపిపీ విద్యుత్ కర్మాగారంలో రెండు దశాబ్దాలుగా కాంట్రాక్ట్ కార్మికులు చాలీచాలని జీతాలతో జీవనం కొనసాగిస్తున్నారని, అయితే ఈ మధ్య కాలంలో జీవో నెంబర్ 163 ని 01- 11-2022 తేదీన రాష్ట్ర ప్రభుత్వం నెల్లూరులోని కేవలం ట్రాన్స్కో లో పని చేస్తున్నటువంటి 39 మంది కాంట్రాక్టు కార్మికులకు మాత్రమే అమలుపరిచి వారిని పర్మినెంట్ ఉద్యోగస్తులుగా పదోన్నతి కల్పిస్తూ ఆర్టీపీకి జూనియర్ అసిస్టెంట్, జెపిఏలుగా అవకాశం కల్పించారని, ఏపీ జెన్కోకు ఎటువంటి సంబంధం లేని కార్మికులను ఆర్టిపిపి పర్మనెంట్ ఉద్యోగస్తులుగా పంపడం ఇక్కడ ఉన్నటువంటి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని, తద్వారా వారి కుటుంబాల జీవనం సాగించడం కూడా చాలా కష్టతరంగా ఉంది కనుక ఆర్టీపీలోని కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, టిఎన్టియుసి జిల్లా నాయకులు జహీర్, ఐటిడిపి రెహమాన్, 33వ బూత్ ఇంచార్జ్ అబ్దుల్ కలాం, తదితరులు పాల్గొన్నారు.

కమనీయంగా కార్తీక మాసం చివరి సోమవారం ప్రత్యేక పూజలు

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 21 ప్రభాతవార్త :

కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలోని అగస్త్యేశ్వర స్వామి ఆలయం, రామలింగేశ్వర స్వామి ఆలయం, అమృతేశ్వర స్వామి ఆలయం, తదితర శివాలయాలలో వున్న స్వామి, అమ్మవారి విగ్రహాలకు, విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర, అయ్యప్ప స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి రుద్రాభిషేకం, బిల్వార్చన, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. పాల్గొన్న భక్తులు కార్తీక దీపాలు వెలిగించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.

భూ తగాదాలతో మహిళలపై దాడి

కలికిరి, నవంబర్ 21 ప్రభాతవార్త

దాడిచేశారంటూ ఏఎస్ఐకి ఫిర్యాదు చేసిన బాధితురాలు

పాతకక్షలతో ఇద్దరి మహిళలపై దాడిచేసి గాయపరిచిన సంఘటన మండలంలోని గుట్టపాళ్యం పంచాయితీ దిగువ కంభంవారిపల్లెలో చోటు చేసుకొంది. ఏఎస్ఐ మధుసూదనాచారి కథనం మేరకు వివరాలిలావున్నాయి. గుట్టపాళ్యం పంచాయితి దిగువ కంభంవారిపల్లెకు చెందిన చంద్రారెడ్డికి అతని సోదరుడు ఆదినారాయణ రెడ్డికి గత కొద్ది నెలలుగా భూతగాదాలు ఉన్నాయి. దీంతో కక్షలు పెంచుకొన్న చంద్రారెడ్డి ఆయన భార్య కళావతి, కుమారుడు ఓబుల్‌డ్డి, భార్య లక్ష్మిలు అదే గ్రామానికి చెందిన ఆదినారాయణ రెడ్డి ఇంటిపై దాడిచేసి భార్య చంద్రమ్మను, కుమార్తె వాణిలపై కొడవలితో దాడిచేసి గాయపరచడం జరిగింది. దీంతో కలికిరి ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు పొంది ఏఎస్ఐ మదుసూదనాచారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్ఐ లోకేష్‌రెడ్డి పర్యవేక్షణలో నిందితులు చంద్రారెడ్డి, కళావతి, ఓబుల్‌రెడి , లక్ష్మీలపై కేసు నమోదు చేశారు.

సిసిరోడ్డు విస్తరణ పనులకు భూమి పూజ

ప్రొద్దుటూరు, నవంబర్ 21 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో 9 13 వ వార్డులకు సంబంధించిన శ్రీనివాస నగర్ మొదలుకొని నోకియా సెంటర్ వరకు సుమారు 50 లక్షలతో సిసి రోడ్డు విస్తరణ పనులకు సోమవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రత్యాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కారానికి వరద గర్జన పనులు చేపడుతున్నామన్నారు అందులో భాగంగా 9, 13 వార్డులకు సంబంధించి ప్రజలకు అసౌకర్యంగా ఉన్న సిసి రోడ్డుకు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. పట్టణంలో ఇప్పటికే సుమారు 80 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు అలాగే సచివాలయ నిధులను ప్రజల మౌలిక వసతులు ఏర్పాటు చేయుటకు ఉపయోగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి వైసిపి సీనియర్ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి 9వ వార్డు కౌన్సిలర్ సత్యం 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ రాగుల శాంతి 14 వ వార్డు కౌన్సిలర్ జిలాని భాష వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామగ్రామానా కార్తీకశోభ శివనామస్మరణతోమారుమ్రోగిన ఆలయాలు

శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

రాజుపాళెం, నవంబరు21, ప్రభాతవార్త.

మండల పరిధిలోని గ్రామగ్రామానా కార్తీకమాసం చివరిసోమవారం కార్తీశోభ సంతరించుకున్నది,ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడినవి, ప్రత్యేకపూజలతో, భజనలతో, శివనామస్మరణతో మారుమ్రోగినవి. భక్తులకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. వెల్లాల పుణ్యక్షేత్రంలో శ్రీభీమలింగేశ్వరస్వామి ఆలయలంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అర్కటవేములలో శ్రీసోమనాదస్వామి ఆలయంలో శ్రీత్రిపురసుంధరిదేవి సమేతంగా శ్రీసోమనాథస్వామి కళ్యాణం, ఉత్సవవిగ్రహాల ఊరేగింపు ,భజన,అన్నదానకార్యక్రమం నిర్వహించారు. కొర్రపాడు గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు, శ్రీధఙీసీతారామస్వామి జ్ఞానోదయం జరిగిన ఆలయంలో అన్నదానం,హరిభజన కార్యక్రమంను నిర్వహించారు.రాజుపాళెం,పర్లపాడు,గోపాల్లె,తదితరల గ్రామాలలో ఆలయాలో కార్తీకశోభ ప్రత్యేకంగా కనిపించినది.

ఉపాధ్యా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

ఒంటేరు శ్రీనివాసులు

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 21 ప్రభాతవార్త :

2022 అక్టోబరు 1వ తేదీ నుండి ఈ నెల 7వ తేదీ వరకు కడప జిల్లాలో జరిగిన ఉపాధ్యాయ ఓటర్ల నమోదు కార్యక్రమంలో వివిధ అన్ ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల నుండి భారీగా అనర్హులైన ఓట్లు నమోదు అయ్యాయని వివిధ పత్రికలలో వార్తలు వచ్చిన నేపథ్యంలో,అలాంటి ఓట్లను ఓటర్ల ముసాయిదా జాబితా నుండి తొలగించి, సరియైన అర్హతా పత్రాలు లేకున్ననూ ఓటర్ల నమోదు ఫారంలపై సంతకాలు చేసి నకిలీ ఓట్ల సహకరించిన సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం వైయస్సార్ కడప జిల్లా కలెక్టరు విజయరామరాజుని ఆయన కార్యాలయ ప్రాంగణంలో కలిసి ఫిర్యాదు చేసినట్లు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి,రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్తోజు వీరబ్రహ్మం లు ఒక ప్రకటనలో తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గజ్జల వేమనారాయణ రెడ్డి, సంజీవరెడ్డి, వేమనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్‌ను సెస్పెండ్ చేయాలి

కేవీపల్లె, నవంబరు21, ప్రభాతవార్త,

జడ్పీటీసీ కి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

హాస్టల్ వార్డెన్ రాచర్ల వెంకటేశ్వరరావును సస్పెండ్ చేయాలని మోటుపల్లెవాండ్లపల్లె పంచాయతీ గొడవాండ్లపల్లె గ్రామస్తులు జడ్పీటీసీ గజ్జెల శ్భతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ గొడవాండ్లపల్లె గ్రామం పిచ్చికుంట్ల గామ్రస్తులకు 2006 సంవత్సరంలో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి హయంలో కాలనీ ఇండ్లు మంజూరు చేశారు. అందులో ఇండ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం కాలనీలో హాస్టల్ వార్డెన్ రాచర్ల వెంకటేశ్వరరావు, అతని కుమారుడు గత రెండు నెలల నుంచి కాలనీ స్థలం మాదని, ఇండ్లు ఖాళీ చేయాలని బేదిరింపులకు పాల్పడుతున్నారు. దీంతో గ్రామస్తులు జడ్పీటీసీ గజ్జెలశ్భతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. జడ్పీటీసీ స్పందించి ఎంపీ, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

టీటీడి విలీనంతో సౌమ్యనాథుని శోభా శిఖరాయమానం

బద్వేలు, నవంబరు 21 ప్రభాతవార్త :

నందలూరు బౌద్ధరామయం, శ్రీ సౌమ్యనాథ దివ్యధామం అయిన ఆలయాన్ని టీటీడీలో విలీనం చేయడం శుభ పరిణామమని గ్రంథ రచయిత విద్వాన్ డా॥ గానుగపెంట హనుమంతరావు అన్నారు. శ్రీ సౌమ్యనాథ ఆలయ చారిత్రాత్మక పౌరాణిక పర్యాటక రంగ పరంగా సుప్రసిద్ధ కొలువైన దేవాలయం అన్నారు. ఆగమ శాస్త్ర రీత్యా ఒక సంపూర్ణ ఆలయం అన్నారు. మహిమలు కలిగిన సౌమ్యనాథ ఆలయంతో అనుబంధం ఉందని, 1976 నుండి 1980 వరకు జిల్లా పరిషత్ పాఠశాలలో పండితునిగా పనిచేస్తూ స్వామికి సేవ చేసుకునే భాగ్యం కలిగిందన్నారు. మండల దీక్షతో సహస్ర నామార్చన చేసి స్వప్నంలో సాక్షాత్కారం పొందానన్నారు. ఇంత ప్రతిష్ఠ కలిగిన సౌమ్యనాథ ఆలయాన్ని టీటీడీలో విలీనం చేయడం శుభ పరిణామం అని, పర్యాటకంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.

తప్పు చేసిన అధికారులందరిపై కేసు నమోదు చేయాలి

- మానవ హక్కుల పరిరక్షణ జనరల్ సెక్రటరీ ముత్యాల ప్రసాదరావు

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 21ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలం రంగసముద్రం పంచాయతీలో గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు పేదల భూములను అక్రమంగా ఆన్‌లైన్ చేసిన విఆర్వో, తహశీల్దార్లకు సోమవారం రాష్ట్ర కాయుక్త కోర్టు కర్నూలు నందు తప్పు చేసిన అధికారులందరిపైన కేసు నమోదు చేయవలసిందిగా మానవ హక్కుల పరిరక్షణ జనరల్ సెక్రటరీ ముత్యాల ప్రసాదరావు పిటిషన్లు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ భూములు, వాగులు, వంకలు కాలువలు అన్ని అక్రమ పద్ధతి ద్వారా ఆన్‌లైన్ చేసి రిజిస్టర్ కారకులైన విఆర్వో, తహశీల్దార్లపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్తీక మాసం చివరి సోమవారం దపిలేశ్వరి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 21ప్రభాతవార్త:

బి.కోడూరు ఎం. నరసింహపురం సమీపంలో వెలసిన శ్రీ ధపిలేశ్వరీ అమ్మవారికి కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా బి.కోడూరు మాజీ జడ్పీటిసి చౌదరి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దపిలేశ్వరి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పూజలు అమ్మవారికి అంగరంగ వైభవంగా చేపట్టారు. వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి రాష్ట్ర సెక్రటరీ నాగార్జున రెడ్డి, వైఎస్సార్ పార్టీ నాయకులు, బి.కోడూరు మాజీ జడ్పీటిసి చౌదరి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను సొంత నిధులతో పరిష్కరిస్తున్న అలీ అక్బర్ సేవలు భేష్

కడప ఏడురోడ్లు, నవంబరు 21, ప్రభాతవార్త:

స్థానిక 34వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వీధి లైట్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడే వారు. ఇదే సమస్యను ప్రజలు కార్పొరేటర్ అలీ అక్బర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కార్పొరేషన్ అధికారులతో పలుమార్లు ఫిర్యాదు చేశారు. అయితే సమస్య ఎంతకు పరిష్కారం కాకపోవడంతో తన సొంత నిధులు రూ.1.75లక్షలు ఖర్చు పెట్టి దాదాపు 75 లైట్లను కొనుగోలు చేసి డివిజన్‌లోని సమస్యాత్మక ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఈ విషయమై సోమవారం ప్రభాతవార్తతో అలీ అక్బర్‌ను ప్రశ్నించగా ప్రజా సేవయే తన కర్తవ్యమన్నారు. డివిజన్ ప్రజలు నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారి సమస్యలను పరిష్కరించడం నా ధర్మమన్నారు. ఒక గల్లీలో సొంత నిధులు రూ.1.50లక్షలతో సిమెంటు రోడ్డు వేయిస్తున్నానన్నారు. ఇటువంటి సేవలందిస్తున్న అలీ అక్బర్‌కు ప్రజలు భేష్ అని ప్రశంసిస్తున్నారు.

ఎక్కడ వేసిన గొంగళిలా నగర శివారు సమస్యలు

డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.జబ్బార్

కడప ఏడురోడ్లు, నవంబరు 21, ప్రభాతవార్త:

కడప నగరంలోని శివారు ప్రాంతాల్లో కాంగ్రెస్ హయాంలో కొత్తగా పలు కాలనీలను ఏర్పాటు చేసి ఇచ్చారని డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.జబ్బార్‌ఖాన్ గుర్తు చేవారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ కాంగ్రెస్ తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. నగర శివార్లలోని వైఎస్ఆర్ కాలనీ, ఇందిరా కాలనీ, ఆటోనగర్ లాంటి పలు కాలనీల్లో రోడ్లు, మురుగు కాలువలు లాంటి సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశానుసారం ప్రజల అండతో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ముస్లింల హక్కుల అభివృద్ధి కోసమే ముస్లిం ఐక్యవేదిక

కడప వైద్య విభాగం, నవంబరు 21, ప్రభాతవార్త:

ముస్లిం హక్కుల అభివృద్ధి కోసమే ముస్లిం ఐక్యవేదిక ఏర్పడిందని ప్రముఖ సంఘ సేవకుడు సయ్యద్ సలావుద్దీన్ తెలిపారు. ముస్లింలకు అవగాహన కల్పించడం కోసం ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సభలు చేపట్టారు. ఈ సభలు నెల్లూరు నుంచి ప్రారంభమై మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, కడప, అనంతపురం, మదనపల్లె మీదుగా సాగిందన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూ ముస్లిం సభ్యులు పరిష్కారం కోసం డిసెంబరు 4వ తేదీన మదనపల్లిలో రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ముస్లిం మైనార్టీలపై వరుస ఆఘాయిత్యాలు

జిల్లా టిడిపి మైనార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాషా

కమలాపురం, నవంబర్ 21 ప్రభాతవార్త : రావాలి కావాలి జగన్ అని, ఏరికోరి తెచ్చుకున్న ప్రభుత్వంలో ఇటువంటి కనీవినీ ఆఘాయిత్యాలు అరాచకాలు ముస్లిం మైనారిటీలపై జరుగుతుంటే మీరు చోద్యంచూస్తూ ఉండడం ఏమిటి ఎందుకని వైసీపీ ముస్లిం మైనారిటీ ప్రజాప్రతినిధులు కనీసం స్పందించటం లేదు, మొన్న నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబ సమేతంగా ఆత్మ హత్య చేసుకోగా, నిన్న కర్నూల్ జిల్లా అత్యాచారయత్నం చేసి హత్యకుగురైన హజిర హంతకుల జాడ ఇప్పటివరకు లేదు. ఇదిఇలాఉంటే సోమవారం కదిరి పట్టణానికి చెందిన ఇమామ్ బి నివాసాన్ని కూల్చివేయడం, చూస్తుంటే ఇందుకేనా మిమ్మల్ని ప్రజలు ఏరికోరి ఎన్నుకొని మీకు అధికారం ఇచ్చింది అని తీవ్రముగా విమర్శించారు.

చలి మంచు ముంగిట్లో పల్లెసీమలు

బి.కొత్తకోట, నవంబర్ 21 ప్రభాతవార్త

శీతాకాలం రానే వచ్చి చలిబూతం గ్రామసీమలను గజ గజ వణికిస్తోంది .ఉదయం 6 గంటలకు సూర్యోదయం అందరి దినచర్య ప్రారంభంభానికి స్వాగతం పలుకుతుంది. అయితే వర్షాభావంతో చెరువులు ,కుంటలు,చెక్ డ్యాంలు నిండుకుండలా తోనికిసలాడడం భూమాత చల్లబడి వాతావరణం మారిపోయి పొగ మంచు కమ్ముకోవడంతో వేకువజామున పచ్చని పల్లెసీమలు చలి మంట కాచుకుంటు కనువింద

ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు

ఆర్డీఓ ఎంఎస్.మురళి

మదనపల్లె, నవంబర్ 21 ప్రభాతవార్త:

ప్రజాసమస్యలపరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీఓ ఎంఎస్. మురళి తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఆర్డీఓకు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందనలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజలు సమస్యలు విన్నవించేటప్పుడు ఆధార్‌లతో పాటు విన్నవించాలన్నారు.ఈ సమస్యల్లో ముఖ్యంగా భూ సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వచ్చాయన్నారు. కార్యక్రమంలో వివిధశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

పతనమైన టమోటా ధరలు

మదనపల్లె, నవంబర్ 21 ప్రభాతవార్త:

మదనపల్లె టమోటా మార్కెట్‌లో టమోటా ధరలు తగ్గుముఖం పట్టాయి. పదిరోజులుగా ధరలు గణనీయంగా తగ్గాయి. సోమవారం మార్కెట్‌యార్డులో పదికిలోల బాక్స్ రూ.56లనుంచి 76ల వరకు పలికింది. దీంతో రైతులు తవ్రంగా నష్టాలను చవిచూడాల్సి వస్తోందన్నారు. వర్షం కారణంగా టమోటా సాగు దెబ్బతినడం, కాయలకు మచ్చ తగలడంతో మార్కెట్లో టమోటాలు అమ్ముడుపోవడం లేదన్నారు. మార్కెట్‌యార్డు నుంచి టమోటాలను తమిళనాడు, మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఒడిస్సా రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. బయట ప్రాంతాల్లో టమోటాలకు డిమాండ్ లేకపోవడం వల్ల ధరలు తగ్గాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఏదిఏమైనా టమోట రైతులు కాయలకు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులను ప్రభుత వ్ం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

నేలమల్లేశ్వరస్వామి ఆలయంలో పూజలు

మదనపల్లె, నవంబర్ 21 ప్రభాతవార్త:

నిమ్మనపల్లె మండలంలోని ప్రముఖ నేలమల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తీక చివరి సోమవారం సందర్భంగా పూజలు వైభవంగా జరిగాయి. ఈ పూజల్లో టిడిపి నియోజకవర్గ నాయకులు శ్రీరామినేని జయరామ్‌నాయుడు తన అనుచరులో కలసి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి ఆలయంలో దీపారాధన చేసి మొక్కులు తీర్చుకొన్నారు. పట్టణంలోని పలు శివాలయాల్లో కార్తీక సోమవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి.

ఇదేమి ఖర్మ కార్యక్రమాలు విజయవంతం చేయండి

మదనపల్లె, నవంబర్ 21 ప్రభాతవార్త:

రాజంపేట పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో డిసెంబర్ 1నుంచి నిర్వహించునున్న ఇదేమి ఖర్మ అన్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు టిడిపి రాజంపేట పార్లమెంటు నేత గంటా నరహరి తెలిపారు. సోమవారం హైదారాబాద్‌లో చంద్రబాబును గంటానరహిర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద్భర్భంబగా కొద్దిసేపు పార్లమెంటుపై ఆరా తీస్తూ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. దీంతోపాటు పార్టీ సభ్యత్వ నమోదు, బాదుడే బాదుడు కార్యక్రమాలు విజయవంతమైనట్లు ఇదేమి ఖర్మ అన్న కార్యక్రమాలపై కూడా విజయవంతం చేయాలని సూచించారు.

వైభవంగా అంబులంపూజ

రామసముద్రం, నవంబర్ 21 ప్రభాతవార్త:

రామసముద్రం మండలంలోని నడింపల్లి పంచాయితీ మొరుంపల్లె గ్రామంలో అయ్యప్పస్వామి అంబలం పూజలు ఘనంగా నిర్వహజంచారు. ఈ పూజా కార్యక్రమంలో పలువురు అయ్యప్పమాల ధరించిన స్వాములు, భక్తాదులు పాల్గొని భజనలు చేవారు. ఈ పూజకు సర్పంచ్ ఆదినారాయణ, గురుస్వాములు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భార్యపై హతాయత్నం

మదనపల్లెక్రైం, నవంబర్ 21 ప్రభాతవార్త:

భర్త నుంచి భార్య వేరుగా ఉంటూ జీవనం చేస్తున్న భార్యపై పాశవికంగా దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన మదనపల్లెలో సోమవారం చోటుచేసుకొంది. బి.కొత్తకోటకు చెందిఒన ప్రతిభ(28) సీతారాం దంపతులు మనస్థార్థలు కారణంగా మూడేళ్ళగా విడిపోయారు. పట్టణంలోని కురవంకలో ప్రతిభ అద్దె ఇంటిలో ఉంటూ ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తూ జీవనం పొందుతోంది. ఈ క్రమంలో భర్త తాగివచ్చి ఇంటిలో నిద్రిస్తున్న ప్రతిభపై పాశవికంగా కర్రలు, రాళ్ళతో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో తప్పించుకొని రక్తగాయాలతో స్థానిక జిల్లా ఆసుపత్రికి చేరుకొంది. చికిత్సలు అందిస్తున్న వైద్యులు మేరకు ఒకటవ పట్టణ పోలీసులు ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి నిందితుని కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

మదనపల్లెక్రైం, నవంబర్ 21 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడిన సంఘటన సోమవారం తంబళ్లపల్లెలో జరిగింది. బాధితుల కథనం మేరకు అడవినాయునిచెరువుపల్లెకు చెందిన శివన్న(40), అంజనమ్మ(35) తరిగొండ వెంగమాంగ దైవదర్శనం కోసం ద్విచక్రవాహనంలో వెలుతుండగా మార్గమద్యంలోని తంబళ్లపల్లెలో ఎదురుగా వచ్చిన టెంపో ద్విచక్రవాహానాన్ని ఢీ కొంది. ఇది గమనించిన స్నాఇకులు 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. శివన్నకు కాలు విరగడంతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి రెఫర్ చేశారు. తంబళ్లపల్లె పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బలిజ జేఏసిచే శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహ ప్రతిష్ట

మదనపల్లెక్రైం, నవంబర్ 21 ప్రభాతవార్త:

మదనపల్లెలో శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహ ప్రతిష్ట గురించి మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషాను కలిసిన మదనపల్లె బలిజ గౌరవ అధ్యక్షులు వైఎస్.మునిరత్నవం, కాపు బలిజ, తెలగ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ప్రసాద్‌కుమార్‌లు కలసి శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహాన్ని ప్రతిష్టకోసం ఎమ్మెల్యేను కలిశారు. పుంగనూరు రోడ్డు వెళ్ళే మార్గంలో బైపాస్‌రోడ్డు సర్కిల్ వద్ద విగ్రహాన్ని ఏర్పాటు కోసం అప్పటి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారన్నారు. శ్రీక్రిష్ణదేవరాయులు జయంతి ఉత్సవాలను సదరు సర్కిల్ నందు అక్కడే నిర్వహిస్తు వస్తున్నామన్నార. కావున సదరు ఈ విషయంపై సానకూలంగా స్పందించి పుంగనూరు రోడ్డులోనే విగ్రహ ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బలిజ సంఘం అధ్యక్షులు రమణ, నాగరాజు, అకుల క్రిష్ణమూర్తి, బాల మాలిశేఖర్, పట్టణ బలిజసంఘం అధ్యక్షులు బాలు,బాలాజి, గిరిధర్, చంద్ర, మణికంఠరెడ్డి, ఆడపా సురేంద్ర, హనుమంతు, శివ,ఈసి సభ్యులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

ఎస్ఐ లోకేష్‌రెడ్డి

కలికిరి, నవంబర్ 21 ప్రభాతవార్త:

వాహనదారులు ట్రాఫిక్ నిబందనలు పాటించకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ లోకేష్‌రెడ్డి వాహనదారులను హెచ్చరించారు. సోమవారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా నడిపే వాహనదారులకు అదే విధంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అధికంగా ఆటోలలో ప్రయాణీకులను తరలిస్తున్న ఆటోడ్రైవర్లకు ఎస్ఐ జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆహనదారులు ఖచ్చితంగా లైసెన్స్ పొందాలన్నారు. ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆటోలను నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే క్రిమినల్ కేసులు పెడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్స్ రాజేంద్రప్రసాద్, కొండప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

కురబలకోటను వాయల్పాడు ప్రాజెక్టులో విలీనం చేయకండి

కురబలకోట, నవంబర్ 21 ప్రభాతవార్త :

మదనపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న కురబలకోట మండలాన్ని వాల్మీకిపురం ఐసిడిఎస్ ప్రాజెక్టులోకి విలీనం చేయరాదని కోరుతూ యూనియన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి రాజేశ్వరీ, మదనపల్లె ప్రాజెక్టు అధ్యక్షురాలు మధుర వాణిలు సోమవారం మదనపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాజెక్టుల క్రమబద్ధీకరణ పేరుతో 10నూతన ప్రాజెక్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కురబలకోటను వాయల్పాడులో విలీనం చేయడం వల్ల గర్భిణీలు, బాలింతలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తవ్ర ఇబ్బందులకు గురవుతారిన తెలిపారు. విలీన ప్రతిపాదనలు విరమించకపోతే ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సుచిత్ర, ప్రమీల, లలిత, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

నూతన టెక్నాలజీపై పట్టు సాధించాలి

కురబలకోట, నవంబర్ 21 ప్రభాతవార్త :

ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన టెక్నాలజీపై పట్టు సాధించాలని మైండ్‌ట్రీ కంపెనీ ముఖ్య అతిథి ప్రమోద్ అన్నారు. సోమవారం మిట్స్ కళాశాలలో పోస్టుఆఫర్ కనెక్టు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. బిటెక్, ఎంసిఏ చివరి సంవత్సరం చదువుతున్న 234మంది విద్యార్థులకు మైండ్‌ట్రీ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగాలు లభించాయని ఆయన తెలిపారు. ఉద్యోగంలో చేరేముందు ఈ విద్యార్థులు 3నెలలు ఇంటర్నషిప్‌లు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు హార్టిఫిషియల్, ఇంటలిజెన్స్, డేటాసైన్స్, మిషన్ లర్నింగ్ నూతన సాంకేతిక పద్ధతులపై పట్టు సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లెప్రిసి సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి

కురబలకోట, నవంబర్ 21 ప్రభాతవార్త :

వాలంటీర్లు ఇంటింటా లెప్రసి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మదనపల్లె డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ వేణుగోపాల్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కురబలకోటలో వాలంటీర్లు నిర్వహిస్తున్న సర్వేను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లెప్రసి అనుమానుతులు ఎవరైనా ఉంటే స్థానిక పిహెచ్‌సికి రెఫర్ చేయాలని ఆయన తెలిపారు. ఈసర్వేను డిసెంబర్ 5వ వరకు నిర్వహించాలి ్స ఉంటుందన్నారు.కార్యక్రమంలో స్తానిక పిహెచ్‌సి డాక్టర్ క్లిస్టల్ దాస్, సిహెచ్‌ఓ జయకుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రామసముద్రంలో లక్ష దీపోత్సవం

రామసముద్రం, నవంబర్ 21 ప్రభాతవార్త :

రామసముద్రం మండలం కర్నాటక బార్డర్‌లోని అవణి గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం లక్ష దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆవణి రాజు క్షత్రియ సంఘం, గ్రామ పెద్దలు పర్యవేక్షణలో ఈ లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మెన్ విజయకుమార్‌రాజు, సుబ్బరాజు, సత్యరాజు, వెంకటేష్‌రాజు, భూపతిరాజు, మాజీ జడ్పిటిసి క్రిష్ణప్ప, ఆనందరెడ్డి, మాస్టర్ తమ్మన్న, లావణ్య, జ్యోతిరాజు, వల్లాల కులస్థులు, ప్రజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వకరించారు.

సిసి రోడ్డుకు భూమిపూజ

రామసముద్రం, నవంబర్ 21 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలోని చోకండ్లపల్లెకు సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ సోమవారం నిర్వహించారు. ఈ సిసిరోడ్డుకు ఎంపి నిధులతో రూ.10లక్షలు, ఎంపిటిసి నిధులు రూ.5లక్షలతో నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో ఎంపిటిసి, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన కుంభాభిషేకం

నిమ్మనపల్లె, నవంబర్ 21 ప్రభాతవార్త:

నిమ్మనపల్లె మండలం తవళం పంచాయితీ శివాలయంలో సోమవారం ఘనంగా జల కుంభాభిషేకం జరిగింది. ఈసందర్భంగా 20మంది వేద పండితుల నడుమ వివిధ రకాల మంత్రాలను పటిస్తూ వివిధ రకాల వాయిద్యాల మద్య కుమారనది నుంచి జలాలను తీసుకువచ్చి శివునికి సమర్పించారు. భారీ సంఖ్యలో అన్నదానం జరిగింది. ఎస్ఐ పాతిమాభి బారీ బందోబస్తు నిర్వహించారు. ఆర్టీసి బస్సులు నడిచాయి. ప్రముఖ వేదపండితులు నరసింహా, రెడ్డప్ప, సత్యాస్వామి, శంకర్‌శాస్రీ ్రలు పాల్గొనగా వైకాపా కన్వీనర్ రమణారెడ్డి, టిడిపి నాయకులు జయరామ్‌నాయుడు వేలాధిసంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

బస్సు వేళలు మార్పుచేయాలని డిఎం కార్యాలయం వద్ద ధర్నా

బద్వేలు రూరల్, నవంబరు 21 ప్రభాతవార్త :

బద్వేలు, గోపవరం మండలాలకు వెళ్ళే బస్సు వేళలు మార్పు చేయాలని డిపో కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ముఖ్యంగా గోపవరంకు వెళ్ళే గట్టుపల్లె బస్సు వేళలు మార్చాలని బద్వేలు ఆర్టీసి డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట సోమవారం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి లు మాట్లాడుతూ గోపవరం మండలంలోని గట్టుపల్లె నుండి బద్వేలుకు సాయంత్రం నడిపే బస్సు సమయాన్ని మార్చాలని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సౌలభ్యంగా ఉండే విధంగా మార్పు సమయాన్ని, ఈ బస్సులో దాదాపు 15 గ్రామాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రయాణం సాగిస్తున్నారని, ఉపాధ్యాయులను, విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని 3-30 గంటలకు బయల్దేరే బస్సును 4-15 గంటలకు మార్చడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు బస్సు వేళలను మార్చాలని డిపో మేనేజరుకు విన్నవిస్తే డిఎం ఉపాధ్యాయులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్లక్ష్యంగా మాట్లాడటం ఎంత వరకు సబబు అని, విద్యార్థులు, ఉపాధ్యాయుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని బస్సు వేళలు యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం డిపో సూపర్‌వైజర్‌కు వినతిపత్రం అందించారు. ధర్నా కార్యక్రమంలో ముడియం చిన్ని, కంచిరెడ్డి, రామచంద్రయ్య, శ్రీనివాసులురెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, మస్తాన్ వలి, చెన్నయ్య, వెంకటసుబ్బయ్య, బాలయ్య, సౌందర్ రాజు, మణికుమార్, వెంకట సుబ్బయ్య, ఎస్తేర్, పద్మావతి, స్వప్న, రాణి పాల్గొన్నారు.

రాచపూడి నాగభూషణం కళాశాలలో ఆర్మీ ఎంపికలు

బద్వేలు, నవంబరు 21 ప్రభాతవార్త :

స్థానిక రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు 2022-23 విద్యా సంవత్సరానికిగాను ఆర్మీ (బాలికలు) ఎయిర్‌ఫోర్స్ విభాగంలో ఎన్‌సిసి ఎన్‌రోల్‌మెంట్ నిర్వహించడం జరిగింది. తిరుపతి ఎన్‌సిసి-5ఎ బెటాలియన్ నుండి విచ్చేసిన ఆర్మీ పిఐ స్టాఫ్ ఆధ్వర్యంలో బాలికలను ఎంపిక చేయడంతో పాటు తిరుపతి 11ఎ బెటాలియన్ నుండి విచ్చేసిన ఎయిర్ వింగ్ పిఐ స్టాఫ్ ఆధ్వర్యంలో ఎన్‌రోల్‌మెంట్ నమోదు నిర్వహించి ఎన్‌సిసి నిబంధనల ప్రకారం బాలురకు దేహ దారుఢ్య, రన్నింగ్ హైట్, వెయిట్ పరీక్షలు మరియు బాలికలకు రన్నింగ్, హైట్, వెయిట్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని ఎన్‌సిసి దినోత్సవ సందర్భంగా ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ అధికారులు మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బద్వేలు శాఖ వారి ఆధ్వర్యంలో ఎన్‌సిసి క్యాడెట్స్ వెంకటేశ్వర నగర్‌లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి మరియు మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి వెంకట సాయికృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఆర్మీ పిఐ స్టాఫ్ భరత్, వీరేంద్ర సింగ్, ఎయిర్ వింగ్ పిఐ స్టాఫ్ మోరియా, వై.ఎస్.కుమార్, బద్వేలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ రమేష్, బ్యాంకు సిబ్బంది సురేష్‌తో పాటు కళాశాల ఎన్‌సిసి ఏఎన్‌ఓస్ లెఫ్టినెంట్ బాల ఓబులేసు, సబ్ లెఫ్టినెంట్ సుధాకర్ రెడ్డి, వీరేంద్ర మరియు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి మృతి

మదనపల్లెక్రైం, నవంబర్ 21 ప్రభాతవార్త :

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొం దుతూ సోమవారం మృతి చెందాడు. రూరల్ పోలీసుల కథనం మేరకు మదనపల్లె మండలం కొత్తవారిపల్లె పంచాయితీ అంకిశెట్టిపల్లెకు చెందిన వెంకటరమణ(81) గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో భాదపడుతుండే వాడు. నడవలేని పరిస్థితికి చేరుకోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యాయ త్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందాడు. ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇదేమి ఖర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

దొమ్మలపాటి రమేష్

నిమ్మనపల్లె, నవంబర్ 21 ప్రభాతవార్త:

రాష్ట్ర టిడిపి పార్టీ అధ్యక్షులు చంద్రబాబు పిలుపుమేరకు మదనపల్లె నియోజకవర్గంలో డిసెంబర్ 1నుంచి చేపట్టే ఇదేమి ఖర్మరా బాబు అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మదనపల్లె టిడిపి ఇన్‌చార్జ్ దొమ్మలపాటి రమేష్ అన్నారు. సోమవారం నిమ్మనపల్లె మండలం సుధాకర్‌రావు గార్డెన్స్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర అదోగతిపాలైందన్నారు. ప్రతి గృహానికి రూ.10వేలు ఆదాయం చేకూర్చి వివిధ రకాలుగా రూ.60వేలు వసూలు చేస్తున్నారే తప్పా ఏమి వరగపెట్టారని ఈనెల 25సిఎం మదనపల్లెకు వస్తున్నారని రోడ్డు పరిస్తితి ఎలా ఉన్నాయని, రాష్ట్రంలోని పులివెందల నియోజకవర్గంలో కూడా సిఎం గెలవలేరని ఇటీవల చంద్రబాబు పర్యటచేసినపుడు అర్థమైందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మల్లప్ప, పార్టీ అధ్యక్షులు రమణ,నాయకులు మునిరత్నం, శ్రీనివాసులు, లక్ష్మన్న విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల భూముల జోలికి వస్తే అడ్డుకుంటాం

-తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

రాయచోటి.నవంబర్ 21 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం ఎగువ అబ్బవరం గ్రామం మరియు చెర్లోపల్లె గ్రామాలలో కలిపి గిరిజనుల అనుభవంలో ఉన్న భూములను అధికారులు నగరవనం పేరుతో ఆక్రమించుకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా నాయకులు మావులూరి విశ్వనాద్ అన్నారు. రాయచోటి రెవెన్యూ అధికారులు, అధికార పార్టీ నాయకులు కలిసి నగరవనం పేరుతో గిరిజన భూములు లాక్కోవడానికి సిద్ధమయ్యారన్నారు. పట్టణ పరిధిలోని ప్రభుత్వ స్థలాలను భూములను వందల ఎకరాలు కబ్జా చేస్తున్న వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ భూములు స్వాదీనం చేసుకుని నగర వనం ప్రాజెక్ట్ నిర్మిస్తే బాగుంటుందన్నారు. గిరిజనులకు సంబందించిన వివిధ సర్వే నంబర్‌లలో ఉన్న 45.49 ఎకరాలు స్వాదీనం చేసుకునే ఆలోచన విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పూసపాటిరమణ, మదన్‌మోహన్, లక్ష్మీనాయక్, శ్రీరాములు నాయక్, బిందునాయక్, గంగోజమ్మ, చక్రీబాయ్, దేవిలీబాయి, బిఎస్పి పార్టీ నాయకులు నాగార్జున, కాంగ్రెస్‌పార్టీ నేత చెన్నకిష్ణలు సంపూర్ణమద్దతు ప్రకటించారు.

డిఈవోపై చర్యలు తీసుకోవాలి

రాయచోటి టౌన్.నవంబర్ 21 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలకు తొత్తుగా మారారని ఈయన పై విచారణ జరిపి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా ఎస్ఎఫ్ఐ, ఎఎఫ్ఎస్ నాయకులు నరసింహ, ఫకృద్దీన్‌లు జాయింట్ కలెక్టర తమీమ్ అన్సారియాకు వినతి పత్రం అందజేశారు. ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు ఫీజు నిబందనలు ఉల్లంగిస్తున్నట్లు పలుమార్లు డీఈవో దృష్టికి తీసుకెళ్లినప్పటికి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా మదనపల్లె, రాయచోటి, రాజంపేట, పీలేరు, కోడూరు ప్రాంతాలలో ప్రభుత్వ నిబందనలుకు అనుగుణంగా ఫీజులు వసూలు చేయకుండా నోటీస్ బోర్డులు కూడా పెట్టకుండా 25శాతం పేద విద్యా ర్థులకు ఉచిత విద్యను అందిస్తున్నామని డిఈవో చెబుతున్నప్పటికి ఎక్కడ అమ లు కాలేదన్నారు. జాయింట్ కలెక్టర్ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆ వినతి పత్రంలో వారు కోరారు.

వాలంటీర్ పోస్ట్‌లకు ఇంటర్‌వ్యూలు పూర్తి

రాయచోటి టౌన్.నవంబర్ 21 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఇటీవల జారీ చేసిన వాలంటీర్ నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్తులకు సోమవారం రాయచోటి మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు కమీషనర్ రాంబాబు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మల్లిఖార్జున నిర్వహించారు. 24 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోగా అందులో 22 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. అధికారులు వారి సర్టిఫికేట్‌లను పరిశీలించారు. ఎంపికయిన వారికి త్వరలో నియామక పత్రాలు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి

- ఎంఎస్‌యూ ఓ.రామాంజులు

తంబళ్లపల్లె, నవంబరు 21, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లోని విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రామాంజనేయులు తెలిపారు. సోమవారం తంబళ్లపల్లెలోని బీసీ బాలుర హాస్టల్, ఎస్టీ బాలుర గురుకులం, కస్తూర్బా బాలికల గురుకులం, మోడల్ స్కూలు బాలికల హాస్టల్‌లో ఎంపీడీవో ఆనంద్‌కుమార్‌తో ఆయన పారిశుద్ధ్యంపై పరిశీలించారు. మరుగుదొడ్లు, పరిసరాలలో మలాథియాన్ పిచికారి చేయించారు. అనంతరం విద్యార్థులు నిత్యం పరిశుభ్రత పాటించాలని, దోమ కాటుకు గురి కాకుండా దోమ తెరలు వాడాలని, వేడి నీరు కవడబోసి తాగాలని, మలేరియా, టైఫాయిడ్, డెంగీ, విష జ్వరాల లక్షణాలు కనిపిస్తే వెంటనే స్తానిక వైద్యశాలలో చూపించుకోవాలన్నారు. వారి వెంట హెల్త్ అసిస్టెంట్ కృష్ణా నాయక్, ఆశా కార్యకర్తలు విజయ, రెడ్డమ్మ, భారతి, గీత, గురుకుల ప్రిన్సిపల్, వార్డెన్లు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నివారణపై ఇంటింటి సర్వే

తంబళ్లపల్లె, నవంబరు 21, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె పంచాయతీలోని పలు గ్రామాల్లో కుష్టు వ్యాధి నివారణకు కోసువారిపల్లె డా.నిరంజన్‌కుమార్‌రెడ్డి ఆదేశ

శ్రీశ్రీశ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి సన్నిధిలో శివునికి ప్రత్యేక పూజలు

బద్వేలు రూరల్, నవంబరు 21 ప్రభాతవార్త :

మండల పరిధిలోని నక్కలగండి సమీపంలో వెలసి వున్న శ్రీశ్రీశ్రీ జగజ్జననీ దప్పిలేశ్వరి అమ్మ వారి ఆలయంలో శ్రీ సాయి వసుధ ట్రస్ట్ ఛైర్మెన్ సాదరి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కార్తీక మాసం నాల్గవ సోమవారం రవి కుమార్ కోటి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు, హోమాలు వైభవంగా నిర్వహించారు. అలాగే ఇక్కడ ఉన్న టువంటి శనేశ్వరుడు, శివలింగానికి శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామికి తెల్లవారుజామున ప్రత్యేక అలంకారాలతో అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో ఆలయ ప్రాంగణంలో గల చెట్ల క్రింద వన భోజన కార్యక్రమం నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా దప్పిలేశ్వరి అమ్మవారు విరాజిల్లుతున్నారని, కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి తీర్థ ప్రసాదాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది క్రిష్ణ, ట్రస్ట్ మేనేజర్ ఆరీఫ్, నిమ్మకాయల రామచంద్రారెడ్డి, లక్ష్మీదేవి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా న్యాయవిజ్ఞాన సదస్సు

కడప లీగల్, నవంబరు 21, ప్రభాతవార్త:

ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా సోమవారం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత ఎర్రముక్కపల్లెలోని గాంధీనగర్ హైస్కూలులో ఉన్న లీగల్ లిటరసీ క్లబ్‌ను పరిశీలించారు. అనంతరం ఆమె న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. నవంబరు 20వ తేదీన జరుపుకునే ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ డే ప్రాముఖ్యతను తెలిపారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉచిత న్యాయ సహాయం గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఆమె ఖాజీపేట మండలం చెన్నముక్కపల్లెలో ఉన్న పునీత్ సెయింట్ లారెన్స్ వృద్ధాశ్రమాన్ని తనిఖీ చేశారు. అక్కడ వృద్ధులకు అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకొని చట్టాల గురించి అవగాహన కల్పించారు. వారి ఆరోగ్య విషయాలను తెలుసుకొని ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు చెన్నయ్య, పారా లీగల్ వాలంటరీ అరుణ కుమారి, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

శేషారెడ్డిపల్లెలో బాదుడే బాదుడు

జమ్మలమడుగు, నవంబరు 21, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మండలం దానవలపాడు పంచాయతీ పరిధిలోని శేషారెడ్డిపల్లె గ్రామంలో సోమవారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా తెదేపా ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్ సుబ్బరామిరెడ్డి మొదట ఆ గ్రామ రామాలయాన్ని సందర్శించి పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి యువకులు మహిళలు నాయకులతో కలిసి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి 2019 ఎన్నికలకు ముందు ఈ జమ్మలమడుగు నియోజకవర్గంలో శనగ పండించే రైతులు అధికంగా ఉన్నారని వవారికి శనగ రేటు క్వింటాకు రూ.6వేలు మద్దతు దరను కల్పిస్తామని అంతే కాకుండా ఈ ప్రాంతంలో ఉక్కు పరిశ్రమను నెలకొల్పుతామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అన్నీ మరిచిపోయారన్నారు. ఈ ప్రభుత్వం పోయి సైకిల్ ప్రభుత్వం వస్తేనే న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంబాపురం రమణారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, కిరణ్ రాయల్, చిన్న గురువిరెడ్డి, గురుశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, వెంకటరెడ్డి, పుల్లారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, మునిరెడ్డి, పెద్ద ఓబుల్‌రెడ్డి, గురుశేఖర్‌రెడ్డి, వెంకటరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, సరస్వతి, సురేష్, అనీల్, స్వరూప్, సత్యం, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రూ.2.50కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ

– వైసీపీ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు, నవంబరు 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గొరిగెనూరు గ్రామంలో రూ.2.50కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి భూమి నిర్వహించారు. సోమవారం ఉదయం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందన్నారు గత పాలకులు ఈ గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి చేయకుండా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించారని అభివృద్ధికి ఈ గ్రామాలు నోచుకోలేదని తెలిపారు. వీటి అభివృద్ధికి జగనన్న ఎంతో కృషి చేశారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం జగనన్న ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మత్తయ్య, ఎంపీటీసీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్కూటర్‌లు ఢీకొని ఒకరు మృతి ఒకరికి గాయాలు

రామాపురం.నవంబర్ 21 ప్రభాతవార్త

కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోని మండల పరిధిలోని గువ్వలచెరువు సమీపంలో గల హరిజనవాడ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు స్కూటర్‌లు ఢీకొని రామక్రిష్ణ మృతి చెందాడు. వెంకటసుబ్బయ్యకు తీవ్ర గాయాలయినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీస్‌లు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. లక్కిరెడ్డిపల్లె మండలం యనమలవాండ్లపల్లెకు చెందిన రామక్రిష్ణ, చెనిక్కాయల పల్లెకు చెందిన వెంకటసుబ్బయ్యలు ఇద్దరు పొలతలకు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గ మద్యంలోకి రాగానే గువ్వలచెరువు హరిజనవాడ వద్దకు రాగా ఎదురుగా వస్తున్న స్కూటర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో రామక్రిష్ణ, వెంకటసుబ్బయ్యకు తీవ్రగాయాలయ్యాయి. ఇద్దరిని 108 సహాయంతో కడప రిమ్స్‌కు తరలించగా మార్గమద్యలో రామక్రిష్ణ మృతి చెందాడు.

కొత్తమెనూ ప్రకారం జగనన్న గోరుముద్ద

-ఎంఈవో

రామాపురం.నవంబర్ 21 ప్రభాతవార్త

కొత్త నిబంధన ప్రకారం పాఠశాలలో జగనన్న గోరుముద్ద మెనూ అమలు చేయాలని మండల విద్యాశాఖాధికారి రామక్రిష్ణుడు తెలిపారు. సోమవారం మండలంలోని మండల విద్యాశాఖా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కొత్త నిబంధనలు అమలు చేస్తూ జగనన్న గోరుముద్దను పాఠశాల విద్యార్థులకు అందించాలని తెలిపారు. కొత్త మెనూ ప్రకారం సోమవారం పొంగల్ ఉడికించిన కోడి గుడ్డు కూరగాయల పలావ్ కోడుగుడ్డు కూర చిక్కి, మంగళవారం చింతపండు లేదా నిమ్మకాయ పలిహోర పచ్చడి దొండకాయ పచ్చడి ఉడికించిన కోడిగుడ్డు, బుదవారం కూరగాయల అన్నం బంగాళాదుంప కుర్మా, ఉడికించిన కోడిగుడ్డు చిక్కి గురువారం సాంబార్ బాత్ ఉచికించిన కోడిగుడ్డు, శుక్రవారం అన్నం ఆకుకూర పప్పు ఉడికించిన కోడిగుడ్డు, చిక్కి, శనివారం ఆకుకూర అన్నం, పప్పుచారు, తీపి పొంగలి ప్రకారం అమలు చేయాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు కొత్త మెనూ తప్పక అమలు చేయాలని అన్నారు.

రాష్ట్రంలో అన్ని రకాల ఉద్యోగాలు భర్తీ చేయాలి

-తెలుగుయువత నాయకులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

రాయచోటి.నవంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని రకాల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగుయువత ఆదేశాలమేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షులు తోపిరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి లు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగాలు భర్తీ చేయాలి. గత మూడన్నర సంవత్సరంల నుంచి డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగయువతకు పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పోరేషన్ ద్వారా వడ్డీలేని రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి కల్పించాలని కోరారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 6500 పోలీస్ ఉద్యోగాలు, మరియు ప్రతి సంవత్సరం అన్ని రకాల ఉద్యోగాలను భర్తీ చేస్తామని పాద యాత్రలో ఇచ్చిన హామీలను నెలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు సత్యారెడ్డి, రమణారెడ్డి, తెలుగుయువత ప్రధానకార్యదర్శి ఆయూబ్, పార్లమెంట్ కార్యదర్శి రాజేష్, రాయచోటి తెలుగుయువత అధ్యక్షులు జాబీర్, తెలుగుయువత కార్యకర్తలు పాల్గొన్నారు.

భూమి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి

రామాపురం.నవంబర్ 21 ప్రభాతవార్త

మండలం సుద్దమల్ల గ్రామం, మంగళపల్లి హరిజనవాడలో శ్రీ సీతారాము దేవాలయం నిర్మాణానికి మంగళవారం లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పనులకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సాయం అందించనుండగా సమరసత సేవా ఫౌండేషన్ సహకారం ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ అన్నమయ్య జిల్లా దేవాలయం కమిటి ప్రతినిధులు జడ్పిటిసి మాసాన వెంకటరమణ, సర్పంచ్ అయోధ్యపురం నాగభూషణరెడ్డి, రాజారెడ్డి, వెంకటనారాయణరెడ్డి, ప్రశాంత్‌కుమార్ రెడ్డి, చెన్నారెడ్డి, ఆంజనేయులురెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరమణాచారి, గ్రామస్థులు పాల్గొన్నారు.

భక్తులతో మారుమ్రోగిన శివాలయాలు

లక్కిరెడ్డిపల్లె.నవంబర్ 21 ప్రభాతవార్త

కార్తీక మాసం పురష్కరించుకుని చివరి సోమవారం లక్కిరెడ్డిపల్లె శివాలయాలు భక్తులతో మారుమ్రోగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు మహిళలు, భక్తి శ్రద్ధలతో రామలింగేశ్వరస్వామి సర్వమంగళదేవిలకు ఘనంగా పూజలు నిర్వహించారు. అలాగే నామాలు గుండు పైన వెలసిన అయ్యప్ప స్వామి సన్నిదిలో వందల సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొని పడిపూజ నిర్వహించారు. సాయంత్రం వేళల్లో లక్కిరెడ్డిపల్లె శివాలయంలో పూజలు దీపాలంకరణ చేశారు.

ప్రతిభకనబరిచిన విద్యార్థికి అభినందనలు

గాలివీడు.నవంబర్ 21 ప్రభాతవార్త

డ్యాన్స్ విభాగంలో ఇంటర్ డిస్ట్రిక్ట్ డ్యాన్స్ కాంపిటీషన్ లో ఏడవ తరగతి చదువుతున్న ఏ.త్రివిక్రమ్ నాలుగవ స్థానంలో నిలవడం గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డెన్న అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలు, నృత్యం, గానం, చిత్రలేఖనం వంటి క్రియాకలాపాలపై ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. తద్వారా విద్యార్థి తనలో ఉన్న ప్రతిభను గుర్తించి సరైన వేదికపై నైపుణ్యాన్ని ప్రదర్శిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే ప్రభుత్వం ధ్యేయం

గాలివీడు.నవంబర్ 21 ప్రభాతవార్త

మహిళల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పలురకాల పథకాలు అమలు చేస్తుందని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపిపి యదుభూషణ్‌రెడ్డి, జెడ్‌పిటిసి మండల వైకాపా మైనార్టీ నాయకులు ఖాదర్ మోహిద్దీన్‌లు అన్నారు. మండలంలోని వెలిగల్లు గ్రామ పంచాయతీ పరిధిలోని కాస్పాలో అంగన్‌వాడీ కేంద్రం భవనం నిర్మాణ పనులకు వారు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్రలో విన్న ప్రజల కష్టాలను సిఎం జగన్ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నారన్నారు. వీరి వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అదనపు కట్నం కొరకు వేదింపులు : కేసునమోదు

చిన్నమండెం.నవంబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని దేవగుడిపల్లె గ్రామం జల్లావాండ్లపల్లెకు చెందిన కోటకొండ లక్ష్మీదేవిని ఆమె భర్త, అత్త, మామలు వేదిస్తున్నారని ఆమె కోర్టుకు వెళ్లడంతో కోర్టు ఆదేశాలమేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. వివారాలలోకి వెళితే జల్లావాండ్లపల్లెకు చెందిన లక్ష్మీదేవి ని 2008 వ సంవత్సరంలో తంబళ్లపల్లెలో అమర్నాథ్ అను వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. అయితే ఇటీవల భర్త, అత్త ఈశ్వరమ్మ, మామ వెంకటరమణ అదనపు కట్నం కోసం వేదింపులకు గురిచేయడంతో విసిగిపోయిన ఆమె వీరిపై కోర్టుకు వెళ్లింది. వేధింపులకు పాల్పడుతున్న వీరిపై కేసు నమోదు చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మన్నూరు హైస్కూల్ విద్యాకమిటి ఛైర్మన్ ఎన్నిక అక్రమం

జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు

రాజంపేట అర్బన్, నవంబరు 21 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం మన్నూరు హైస్కూల్ విద్యాకమిటి ఛైర్మన్ ఎన్నికను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారని తెలుగుదేశంపార్టీ ఎస్‌సిసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ తమీమ్‌అన్సారియాకు ఫిర్యాదు చేశారు. సోమవారం ప్రజావాణిలో జెసికి వినతిపత్రం అందజేశారు. ఛైర్మన్ నాగాంజనేయరెడ్డి జీవనోపాది కోసం కువైట్‌కు వెళ్లిపోయారన్నారు. దీంతో ఖాళీగా ఉన్న ఛైర్మన్ స్థానానికి వైస్ ఛైర్మన్‌గా ఉన్న మందా శివపార్వతిని నియమించాల్సి ఉందన్నారు. అయితే ఎలాంటి సమాచారం లేకుండా జిల్లా హైస్కూల్ అధికారులు కేవలం దళితులమని పక్కనబెట్టి మరొక మహిళను ఎన్నిక చేశారని ఫిర్యాదు చేశారు. దళిత మహిళ అన్న వివక్షతోనే ఛైర్మన్ స్థానాన్ని కేటాయించలేదని ఆరోపించారు. ఈ ఎన్నికను రద్దు చేసి వైస్ ఛైర్మన్‌కు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నేతలు సూరేపల్లె మురళీధర్, తెలుగుదేశంపార్టీ ఎస్‌సిసెల్ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతి శివ, పూర్ణచంద్రరావు, జడ శివ, మధు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

స్వామియే శరణమయ్యప్ప అనే శరణఘోషతో మారుమ్రోగిన నామాలగుట్ట

-పడిపూజ అయ్యప్ప భక్తులకు ఆరోగ్యరక్ష

లక్కిరెడ్డిపల్లె.నవంబర్ 21 ప్రభాతవార్త

అయ్యప్ప పడిపూజ అయ్యప్ప భక్తులకు ఆరోగ్య రక్షగా నిలుస్తుందని గురుస్వాములు గంగరాజు, వెంకటేష్, నరసింహారెడ్డి, గంగయ్య, పద్మేష్, నాగేంద్రలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రామాపురం రోడ్డు మార్గం సమీపంలో వెలసిన నామాలగుట్ట పై రామాపురం ఎస్బిఐ ఏఎస్ఐ సంజీవరాయుడు ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజను గురు స్వాములు ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప భజనలతో నామాల గుట్ట స్వామియే శరణమయ్యప్ప అంటూ మారుమోగింది. మాలలు ధరించిన అయ్యప్ప భక్తులు అయ్యప్ప భజనలతో పరవశించిపోయారు. అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించి అష్టోత్తరాలతో పూజాది కార్యక్రమాలు నిర్వహింపజేశారు. కార్తీక మాసం మొదలుకొని అయ్యప్ప జ్యోతిదర్శనం వరకు నామాల గుట్టపై అయ్యప్ప భక్తులకు అన్ని సౌకర్యాలతో పాటు దాతలు సహకారంతో అనునిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమని పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేశారు. రామాపురం ఎస్‌బిఐ ఎఎస్ఐ సంజీవరాయుడు భక్తులుకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారు. వందలాదిమంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు, మహిళలు, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వికలాంగ పించన్‌లను తనిఖీ చేసిన ఎంపిడివో

చిన్నమండెం.నవంబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని చిన్నమండెం కస్పాలో సోమవారం ఎంపిడివో దివ్యవ వికలాంగ పించన్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పించన్ పొందుచున్న వారి ఇంటింటికి వెళ్లి పించన్‌దారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పించన్‌లు ఎంపికలో అవకతవకలు ఉన్నాయోమోనని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం గ్రామ సమస్యలపై విచారించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శివనామస్మరణతో పోటెత్తిన భక్తజనం

నందలూరు, నవంబరు 21 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని అన్ని శివాలయాల్లో కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో భక్తులు శివాలయంలో కిటకిటలాడారు. శివనామస్మరణతో బారులుతీరి శివుని దర్శించుకొన్నారు. నాగిరెడ్డిపల్లె పంచాయతి పరిధిలోని నారాయణరాజుపేట గ్రామంలో శివాలయం నందు కీ.శే. పల్లె మైరామిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన ముని మనవడు పల్లె తన్వేష్‌రచన్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు వెయ్యి మందికిపైగా భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, పుట్టా శంకర్, ఎలక్ట్రికల్ కిరణ్, ఫరీద్, కనకయ్య, శివకోటి, సుధాకర్, సాయికృష్ణ, పూజారి, సర్వేశ్వరాచారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గోవిందనామస్మరణతో శ్రీవారి సన్నిధికి ఆకేపాటి పాదయాత్ర

రాజంపేట అర్బన్, నవంబరు 21 ప్రభాతవార్త

కడప, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి సోమవారం కలియుగదైవం శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధికి చేరుకొని దర్శనం చేసుకొన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతమైన కుక్కలదొడ్డి నుంచి వేలాదిమంది భక్తులతో సోమవారం తిరుమలకు చేరుకొన్నారు. తిరుమలలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, నియోజకవర్గ వైకాపా నేత గాలివీటి మదన్‌రెడ్డిలు స్వాగతం పలికారు. మేడా అమర్‌నాథ్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. పాదయాత్రలో కడప డిప్యూటి మేయర్ నిత్యానందరెడ్డి, సౌమ్యనాథ ఆలయ ఛైర్మన్ సౌమిత్రి, జడ్పి మాజీ వైస్ ఛైర్మన్ ఇరగంరెడ్డి వెంకటసుబ్బారెడ్డితో పాటు వేలాదిమంది పాదయాత్రలో పాల్గొన్నారు.

నాడు నేడు పై డీఈవో సమీక్ష

రాయచోటి టౌన్.నవంబర్ 21 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా పరిధిలోని ఎంఈవోలతో సోమవారం నాడునేడు పనులపై విద్యార్థుల స్కూల్ డ్రాపౌట్స్ మరియు పాఠ్యపుస్తకాలు తదితర అంశాల మీద జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాయచోటి డైట్ కళాశాలలో ఈ సమావేశం నిర్వహించారు. నాడు నేడు పనులు నాణ్యతతో చేపట్టే విధంగా చూడాలన్నారు. డ్రాపౌట్స్ లేకుండా ఎఈవోలు పరిశీలించాలన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందరికి సరఫరా అయ్యాలేదా విచారించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి, రాజంపేట, కోడూరు, మదనపల్లె, తంబళ్లపల్లె, నియోజకవర్గాలలో పనిచేస్తున్న మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

చిట్వేలి, నవంబరు 21 ప్రభాతవార్త

ఈ యేడాది కార్తీకమాసం నాలుగో సోమవారంతో ముగియనుండడంతో చిట్వేలి మండల పరిధిలోని శైవక్షేత్రాలు భక్తులతో నిండిపోయాయి. శ్రీ శ్యామలాంబ సమేత శ్రీ సోమేశ్వరాలయం, శివాలయంలో వేకువ జామునుంచే భక్తులు దర్శనార్థం బారులు తీరారు. ఆలయ అర్చకులు అమ్మవారిని లక్ష్మీదేవికి ప్రతిరూపంగా కొలిచే తమలపాకులు, వక్క పలుకుల ప్యాకెట్లతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. శివాలయం, శ్రీభద్రకాళి సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయంలో స్వామివార్ల మూల విగ్రహానికి మహాన్యాస ఏకవార రుద్రాభిషేకం, మహానైవేద్యం, మంగళహారతి, మంత్రపుష్పం, దీపోత్సవం తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు. కాగా మండల పరిధిలోని సిఎం రాచపల్లె పంచాయతి కుంటకోన అడవి అమరలింగేశ్వరస్వామి దేవస్థానం నందు కార్తీక మాసోత్సవాలు గ్రామస్థులు గొప్పగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం 2 వేల మందికి కొండయ్యగారిపల్లె కోదండరామాలయ దేవస్తాన సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అలాగే కర్కాటేశ్వరుని ప్రత్యేక్ష స్వరూపమైన గుండాలకోన శైవక్షేత్రం వేలాది మంది భక్తులతో నిండిపోయింది. ఉదయాన్నే ట్రాక్టర్లు, ఆటోల్లో తరలి వెళ్లారు. నక్కలపల్లెలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అన్ని దేవాలయాల్లో మహిళలు పెద్దఎత్తున కార్తీక దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడం గొప్పకార్యం

చిట్వేలి, నవంబరు 21 ప్రభాతవార్త

అన్నదానంతో పేదల ఆకలి తీర్చడం గొప్ప కార్యమని మండల తహశిల్దారు మురళీకృష్ణ అన్నారు. కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా చిట్వేలి మండల పరిధిలోని ఎం.రాచపల్లె గ్రామానికి చెందిన చక్రవర్తుల వరుణ్‌కుమార్‌రాజు మండల పరిధిలోని 30 మంది పేదలకు, యాచకులకు, పారిశుధ్య కార్మికులకు మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు పంచి పెట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తహశిల్దారు మురళీకృష్ణ మాట్లాడుతూ పలు వ్యక్తిగత కార్యక్రమాల సందర్భంగా యువత పలువురికి అన్నదానం నిర్వహించడం పేదవారి ఆకలిని తీర్చడం గొప్పవిషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మానవత సంస్థ ఛైర్మన్ సురేంద్రారెడ్డి, కార్యదర్శి సాయిరాం, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ విలేజ్ డిజిటల్ ల్యాబ్ ప్రారంభం

బద్వేలు రూరల్, నవంబరు 21 ప్రభాతవార్త :

మండల పరిధిలోని అనంతరాజపురం (లక్ష్మీపాలెం) గ్రామంలో వైఎస్సార్ విలేజ్ డిజిటల్ ల్యాబ్‌ను ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి మరియు ఎమ్మెల్యే డా॥ సుధ, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ ఛైర్మెన్, మండల కన్వీనర్, వైస్ ఛైర్మెన్లు, జడ్పీటీసి, ఎంపీటీసీలు, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలు పట్టణానికి ధీటుగా మన గ్రామంలోనే సచివాలయాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యాదవులను ఏకం చేయడమే కార్తీక వన మహోత్సవం..

కడప కార్పొరేషన్, నవంబరు 21, ప్రభాతవార్త:

యాదవులకు ఉపయోగపడే కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, కడప నగర మేయర్ సురేష్‌బాబులు అన్నారు. సోమవారం స్థానిక కడప రామచంద్రాపురంలో వైఎస్ఆర్‌సీపీ జిల్